# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 22 అక్టోబరు, 2025 | పేజీలు : 06


‘తెలంగాణ రైజింగ్ -2047’ సిటిజన్ సర్వేలో పాల్గొనండి




## పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులకు కఠినంగా శిక్ష

ఉమ్మడి జిల్లా బిసి జెఎసి చైర్మన్ వేణుగోపాల్ గౌడ్



**ప్రజాపక్షం/హనుమకొండ :**వరంగల్ ఉర్సు కరీమాబాద్ సెంటర్ లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మొన్న రాత్రి కొంతమంది దుండగలు ధ్వంసం చేయగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప త్యాగశీలైనటువంటి జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగలు విధ్వంసం చేయడం బాధాకరమని, బీసీ ఉద్యమం ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులే వెనుక ఉండి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తులను గుర్తించి పోలీస్ లు కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే ప్రభుత్వం బాధ్యత తీసుకొని వెంటనే కొత్త పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీసీ జేఏసీ ఉపేక్షించదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, జేఏసీ సభ్యులు కురుమిళ్ల శ్రీనివాస్ గౌడ్, చాగంటి రమేష్, సమ్మయ్య, పూజారి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సేవలు చిరస్మరణీయం

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** పోలీసులు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మరణిస్తూ చేస్తున్న సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ అమరవీరులకు కలెక్టర్, డీసీపీ ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దులలో ఆర్మీ జవాన్లు భద్రత విషయంలో 24 గంటలు కాపలాగా ఉంటూ, మరో వైపు పోలీసులు అంతర్గత భద్రత విషయంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి మృతిచెందిన పోలీసుల అమర వీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రమోద్ కొరకు పోలీసులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ, వర్ధన్నపేట, స్టేషన్‌ఘనపూర్ ఏసీపీలు పండరి చేతన్ కుమార్, నర్సయ్య, భీమ్ శర్మ, సీఐలు శ్రీనివాస్‌రెడ్డి, జానకీరామ్ రెడ్డి, శ్రీనివాసరావు, అబ్బయ్య, సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు వినయ్‌కుమార్, శ్రవణ్, భరత్, రామారావు, నవీన్, హమీద్, చెన్నకేశవులు, రాజేష్‌కుమార్, నగేష్, సాయిబాబు, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగాలు మరువలేనివి..

ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. పోలీస్ ఫ్లాగ్ డే పురస్కరించుకొని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వం లోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం తెలిపారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్‌ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5గురు ఉన్నారన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తోందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి

ములుగు జిల్లా వ్యాప్తంగా 169 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ములుగు:**రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సోనియా ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 169 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తేమను కొలిచే, బరువును కొలిచే కాంటా పరికాలను అందించారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన పరికాలను కూడా అందించామని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. రైతన్న పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ప్రభుత్వం, మంత్రి సీతక్క ముందస్తు ఏర్పాట్లు చేశారని, రైతన్నకు అన్యాయం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతన్న శ్రేయస్సే లక్ష్యంగా సాగుతుందని, ఇప్పటికే ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ, గత ఖరీఫ్ సీజన్‌లో సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్, రబీ సీజన్ యందు రైతు భరోసా రూ.6వేలు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రూ.6వేలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడిపేవారు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే ఆన్‌లైన్ చేసి డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ అయ్యేలా పని చేయాలని కోరారు. రైతన్న లేకుంటే మనం ఎవ్వరం లేమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సభ్యులందరూ పాల్గొన్నారు.

# కిట్స్‌లో జరిగిన సమ్మోధిని25 వాల్ ఆర్ట్ ఆఫ్ టెక్నికల్ సింపోజియం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** కిట్స్ వరంగల్ లోసమ్మోధిని25 సాంకేతిక ఉత్సవం సందర్భంగా ఫోటోగ్రఫి, మీడియా క్లబ్ (పి యమ్ సి), స్టూడెంట్ యాక్టివిటీ సెం టర్ (సాక్), కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ ( కిట్స్ డబ్ల్యు) వాల్ ఆర్ట్‌ను డిజైన్ చేసి పెయింట్ చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. దీనిని కిట్స్ డబ్ల్యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎం. శ్రీలత, విద్యార్థి ప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రటరీ, వి. సతీష్ కుమార్ వినూత్న ఆలోచనలతో కూడిన వాల్ ఆర్ట్ ఆఫ్ టెక్ ఫెస్ట్‌ను గొప్పగా విజయవంతం చేసినందుకు కార్యనిర్వాహక సాక్ అధ్యాపక బృందంను, ఫోటోగ్రఫి, మీడియా క్లబ్ బృం దాన్ని, విద్యార్థి సమన్వయకర్తల బృంద్దాన్ని అభినందించారు. ఊహ నుంచి ఆవిష్కరణ అనే ఇతివృత్తానికి సంబంధించి విభిన్న శ్రేణి కళాకృతులను కలిగి ఉన్న వాల్ ఆర్ట్, ఆవిష్కరణ కోసం అ న్వేషణగా కీలక పాత్ర పోషిస్తుందని హైలైట్ చేశారు. దీనిని ఫోటోగ్రఫీ, మీడియా క్లబ్ విద్యార్థులు రూపొందించారు.డీన్‌లందరూ, వివి ధ విభాగాల హెచ్‌ఓడీలు, డీన్ అకడమిక్ అఫైర్స్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, డీన్ స్టూ డెంట్ ఎఫైర్స్, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్. ఎం. శ్రీలత, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమి స్ట్రీ, పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, డాక్టర్ టి. మధుకర్ రెడ్డి, కో కోఆర్డినేటర్స్, డాక్టర్ ఎస్. సునీల్ ప్రతాప్ రెడ్డి, డాక్టర్ బి. విజయ్ కుమార్, విద్యార్థి ప్రతినిధులు పియమ్ సి విద్యార్థి అధ్యక్షుడు, జి. సాయి సుమంత్, ఉపాధ్యక్షుడు, ఎం. ఫణిమాధవ్, చరణ్ సాయి, కె. శశి కాంత్, 100కు పైగా విద్యార్థులు ఫెస్ట్‌లో చురుకుగా పాల్గొన్నారు.

## పెనుగొండలో మైసమ్మతల్లి ఆలయ నిర్మాణం మతాలకతీతంః చిలువేరు సమ్మయ్య గౌడ్



**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మైసమ్మ తల్లి ఆలయం మతాలకతీతమని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. గ్రామంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లకు, ప్రజలకు ఎలాంటి ఆపదలు, ప్రమాదాలు జరగకుండ రక్షిస్తున్న మైసమ్మ తల్లికి నిర్మిస్తున్న ఆలయానికి ఫౌండేషన్ తరపున ఆలయం చుట్టూ నిర్మించే స్టీల్ ఫెన్సింగ్ ఏర్పాటుకు హామీ యిచ్చి, హామీ ప్రకారం మం గళవారం ఆటో యూనియన్‌కు రూ.20 వేలను అందజేశారు. ఆలయ నిర్మాణానికి అడగగానే రూ.20 వేలతో ఆలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ ఏర్పాటుకు సహకరించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్‌కు అభినందనలు తెలుపుతూ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి, మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటూ ప్రతి ఒక్కరికీ సహాయ పడేలా చూడాలని మైసమ్మ తల్లిని కోరుకున్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి రావాలని సమ్మయ్య గౌడ్ ను ఆహ్వానించారు.

## పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సమాజంలో పేదరిక నిర్మూలన కేవలం విద్యతోనే సాధ్యం అని ఇన్ఫోసిస్ సంస్థ సేవా విభాగం మమత కో ఆర్డినేటర్ రాపాక స్వాతి అన్నారు. తన జన్మభూమిపై గల మమకారంతో తమ నాన్న, పుర ప్రముఖులు పజ్జూరి జయహరి కోరిక మేరకు ఈ కళాశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరుశరాములు, కళాశాల అభివృద్ధి కమిటి సభ్యు డు వెంకన్న, శ్రీనివాస్, హరిశ్చంద్రగుప్త, నవీన్, నరసింహరావు, శ్రీనివాస్, జగదీష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా గోపాలపూర్ లోని అరుణోదయ కాలనీలో అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి కాలనీ కమిటీ మరియు మరియు ప్రజలు చిన్నారులు ఒక దగ్గర చేరి ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేరింతల మధ్య దీపావళి టపాసులు కాల్చి ఘనంగా దీపావళి పండుగ జరుపుకున్నారు అరుణోదయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి మధుసూదన్ జాటోత్ రతన్ సింగ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు దీపావళి అంటే దీపాల వెలుగు అని చీకట్లు తొలగి కాంతులు వెదజల్లే పండుగ దీపావళిని భారత దేశంలో అతి పెద్ద పండుగ దీపావళి పండుగ అని అన్నారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అరుణోదయ కాలనీ ప్రజలు కూడా ఒకరి కష్టసుఖాల్లో మరొకరు పాలుపంచుకొని ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పంజాల ప్రతాప్, పోరిక రాజారాం నాయక్, కోశాధికారి ఉప్పుల తిరుపతిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు గజ్జల సత్యనారాయణ, బత్తిని వెంకటరమణ గౌడ్, తుమ్మ మాధవరావు, నల్ల ఉపేందర్, సబ్బని శ్రీనివాస్, ఓదెల భీమ్రాజ్, ముంజం శ్రీనివాస్, కామిడి సతీష్ రెడ్డి,తాటికొండ శ్రీనివాస్, దారావత్ లక్ష్మన్ నాయక్, గుర్రం వేణు, కనుకుంట్లా శివ కుమార్, ఉజ్వాలు రాజేష్, మునిగాల రాజు పాల్గొన్నారు



## పోలీస్ అమరులకు మాదిగ శ్రద్ధాంజలి



**ప్రజాపక్షం /జనగామ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జనగామ మాదిగ కులస్తులు జనగామలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. పూలు వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఊడుగుల కిష్టయ్య, గాదెపాక రాచందర్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు విది నీర్వాహనలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పోలీసులు నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. వారి త్యాగాలు మరువ లేనివని, వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘం నాయకులు కార్యదర్శి స్టాలిన్, ఎల్లేష్ బొట్ల మల్లయ్య,య తిప్పారపు విజయ్‌కుమార్, ఊగుడుల నరసింహ, తొకల శ్రీనివాస్, జాలింగం, పరశురాములు, గడిప రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సకినాల కొమురెల్లిని సస్పెండ్ చేసిన సిపిఎం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సీపీఎం నాయకులు సకినాల కొమురెల్లిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు సీపీఎం పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన రాజు తెలిపారు. మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన కొమురెల్లి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సీపీఎం పార్టీ అతనిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మంగళవారం కూ నూరు గ్రామంలో గ్రామశాఖ కార్యదర్శి శాగ యా దగిరి అధ్యక్షతన సమావేశం జరుగగా రాజు హాజరై మాట్లాడుతూ పార్టీ నిబంధనలకు లోబడి ప్రతి పార్టీ సభ్యుడు పనిచేయాలని, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిని ఉపేక్షించేది లేదన్నారు.

## రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో పాల్గొన్న 3 లక్షల మంది

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25వ తేదీతో ముగుస్తుందన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నందున తెలంగాణ రైజింగ్ అనే వెబ్‌సైట్‌లో సందర్శించి ప్రతి ఒక్కరు తమ సలహాలు సూచనలు అందించాలన్నారు. దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు..

### ఇంటర్ విద్యార్థి మృతి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెంః** మండలంలోని చి ట్యాల గ్రామ సమీప తాడి చెట్ల దగ్గర ముప్పనపల్లి గ్రామం నుండి ఓవర్ స్పీడ్‌తో వస్తున్న కారు చిట్యాల గ్రామం నుండి కన్నాయిగూడెం గ్రామానికి టూ వీలర్ పై వస్తున్న బైక్‌పై వస్తున్న ముగ్గురికి ఢీకొట్టగా అందులో ఒకరు బొచ్చు సుంధుజ(17) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికి తీవ్రంగా గాయాలు కాగా 108 సహాయంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## గ్రామాల అభివద్దే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలు, గిరిజన తండాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. మండలంలోని పెద్దతండా బి, దుబ్బతండాలో స్ట్రీట్ లైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో గిరిజన తండాలకు, గూడాలకు నిధులు మంజూరి చేయించారని ఈ నిధులతో తండా ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. పార్టీ నాయకులు రవి, హరిలాల్, ఏఎంసీ డైరక్టర్ అశోక్, అనిల్, అశోక్, మాణిక్యరావు, హాథీరామ్, వెంకట్, శ్రీను, నవీన్, సురేష్, రాజు, గణేష్చ చంద్రు, తిరుపతి, పాల్గొన్నారు.



## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపోం / వరంగల్ :** తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అం దరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపా రు. తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నా టికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన్ల కలెక్టర్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** విద్యార్థినులకు ఉన్నతమైన విద్యతోపాటు, పోషకాహార విలువలతో కూడిన ఆ హారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ రి జ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామశివారులో కస్తూర్బాగాంధీ విద్యాలయంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా స్టాఫ్ రిజిస్టర్‌ని కలెక్టర్ పరిశీలించి అటెండ్ అయిన టీచర్ల వివరాలతోపాటు మిగతా టీచర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్‌లోకి వెళ్లి మెనూ విధానం పాటించాలన్నారు. తదనంతరం పదవ తరగతిలోకి వెళ్లి విద్యార్థులతో పలు అం శాల మీద కలెక్టర్ మాట్లాడారు. 10వ తరగతిలో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ సందర్శనలో కలెక్టర్‌తో పాటు తహశిల్దార్ ఫణి కిషోర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# అయోడిన్ ఉప్పు వాడకంపై అవగాహన కల్పించాలి

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అయోడిన్ ఉప్పు వాడకంపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే సందర్భంగా డాక్టర్ అప్పయ్య పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోచమ్మ కుంటలో నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య మహిళ క్లినిక్ వచ్చిన మహిళలకు, పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. అయోడిన్ ఉన్న ఉప్పుని వాడాలని, అయోడైజ్డ్ ఉప్పు వాడడం ద్వారా ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేశారు. గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించబడు తుందని, అయోడిన్ లోపం రుగ్మతల (ఐడిడిఎస్) నియంత్రణ, వాటి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం, ఆశా, ఐసీడీఎస్ పాఠశాలలు, పంచాయత్ రాజ్ సంస ల సహకారంతో వివిధ స్థాయిలలో నిర్వహించబడిన సెన్సిటైజేషన్ కమ్ అవగాహన సమావేశాలు, ఆరోగ్య విద్యా శిబిరాలు నిర్వహించాలని కోరారు.అయోడిన్ ఉనికిని చూపించడానికి సంఘంలోని ఆశస్ ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య అవగాహన ప్రదర్శన,ఉప్పు పరీక్ష



కిట్ ద్వారా అయోడైజ్డ్ ఉప్పు ప్రయోజనాల గురించి అవగాహన, ఆరోగ్య సిబ్బంది, ఆశా మొదలైన లైన్ డిపార్ట్మెంట్స్ వారి ద్వారా అయోడైజ్డ్ ఉప్పు వినియోగాన్ని ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, పోచమ్మ కుంట వైద్యాధికారి డాక్టర్ దీప్తి , శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు , పాల్గొన్నారు.

### సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మంగళవారం సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం జనవరి 2025 నుంచి నేటి వరకు 1890 మందిని స్క్రీనింగ్ ను పరిశీలించి పై ఆసుపత్రులకు 59 రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.రెఫర్ చేసిన కేసులను ఫాలో అప్ చేయాలని,చికిత్స పూర్తిగా అయ్యే వరకు చూసుకోవాలని సిద్ధాపూర్, మల్లారెడ్డిపల్లి ఉపకేంద్ర ఏఎన్ఎం లను అడిగి తెలుసుకున్నారు. జనవరి 2025 నుంచి ఇప్పటివరకు 1428 మంది మహిళలను పరీక్షించడం జరిగిందని,అందులో 97 మందిని పై ఆసుపత్రులకు ఉన్నతమైన చికిత్స నిమిత్తం రిఫర్ చేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వైద్యాధికారి, ఎఎన్ఎం,ఆశ, సూపర్వైజర్స్ స్టాఫ్ అందరూ ఆరోగ్య మహిళల క్లినిక్ వచ్చిన మహిళలను ఫాలోఅప్ చేయాలని, పూర్తి చికిత్స అందే వరకు కృషి చేయాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే రాదని తెలియజేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట వైద్యాధికారి డాక్టర్ పాల్, వైద్యాధికారి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోచమ్మకుంట డాక్టర్ దీప్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజరీ సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్లు,హెల్త్ అసిస్టెంట్లు,సిస్టర్లు, ల్యాబ్టెక్నీషియన్లు, ఆశ కార్యకర్తలు స్టాప్ అందరు పాల్గొన్నారు.

# గీసుకొండ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి అంకిత్‌కుమార్



**ప్రజాపక్షం/గీసుకొండ:** గీసుకొండ పోలీస్‌స్టేషన్‌ను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ సాంగ్వార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పనితీరును పరిశీలించి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించడం, కేసులను త్వరగా పూర్తి చేయడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి నిషేదిత మత్తు పదార్థాల రవాణాపై నిఘా పటిష్టం చేయాలన్నారు. దొంగతనాలు, పబ్లిక్ న్యూసెన్స్ జరుగకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య రక్షణ దృష్టిలో పెట్టుకొని వారికి తగినంత విశ్రాంతి ఇచ్చి విధి నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సీఐ విశ్వేశ్వర్, ఎస్సైలు కుమార్, రోహిత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పోలీసు అమవీరులకు నివాళులు



ప్రజాపక్షం/ఆత్మకూరు: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఎస్సై తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పోలీసుల అమరవీరులకు నివాళులర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరెడ్డితోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రాకర్స్ దుకాణాలకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు

**ప్రజాపక్షం/గూడూరు:** దీపావళీ అంటేనే క్రాకర్స్ అని అందరీకీ గుర్తొస్తుంది అయితే ప్రతి దీపావళీ క్రాకర్స్ అమ్మే దుకాణాలు సంఖ్య సంవత్సరం సంవత్సరానికి పెరిగిపోతుండగా దుకాణాల్లో అ గ్ని ప్రమాదాలు సైతం పెరిగిపోతున్నాయి.అయితే తాజాగా గూడూరు మండల కేంద్రంలో అంగడి మైదానంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణాలలో ముందుస్తు సమాచారం లేకుండా కరెంట్ కనెక్షన్స్ ఇచ్చుకోని దుకాణాలు నడుపుతుండగా అది అక్రమము అని చెప్పిన వారిపై వారు ఆగ్రహం వ్యక్తిం చేయగా సదరు వ్యక్తులు విద్యుత్ అధికారులకు సమాచారం అందివేయగా అధికారులు క్రాకర్స్ దుకాణాలకు సంబంధించి కరెంటును నిలిపివేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు తో పాటు జరిమానా విధించారు.అయితే సామాన్యంగా అయితే ప్రతి సంవత్సరం క్రాకర్స్ దుకాణాలు నడిపేవారు. ముందస్తుగా ఫైర్‌సేఫ్టీ అధికారులకు తాత్కాల్లోఅప్లై చేసేకున్న తర్వాత విద్యుత్ సిబ్బంది సదర్ షాపులకు పవర్ సప్లై చేస్తారు. అలా కాకుండా కొంత మంది వారు దగ్గరలో ఉన్న కరెంట్ స్తంభాల నుండి కరెంట్ తీసుకోని క్రాకర్స్ దుకాణాలకు ఇవ్వడంతో కోన్నిసార్లు అనుకోని విద్యుత్ ప్రమాదాల వల్ల పెద్ద మొత్తంలో ఉండే బాంబులు ఒక్కరిగా పేలిపోతే భారీ ప్రమాదం చోటు చేసుకుంటుంది అయితే వాటిని అమ్మే వ్యక్తులు మాత్రం ఇమేమీ పట్టునట్లు వారికి ఇష్టం వచ్చినట్లుగా షాపులు నడిపిస్తూ క్రయవిక్రయాలు చేసస్తున్నారు.అంతుకాకుండా వీరు అధికారులకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి అనధికారికంగా కరెంటు కనెక్షన్ ఇచ్చుకెఉన్నట్లు గూడూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# జిల్లా క్రీడా సంఘాలు అసోసియేసన్లకు గుర్తింపు ఇవ్వాలి

## న్యూ మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** తెలంగాణలో అన్ని క్రీడా సంఘాలు ఫెడరేషన్లు 2016 లో ఏర్పడ్డ నూతన జిల్లాల అన్నింటికీ అధికారిక గుర్తింపు ఇవ్వాలని మంగళవారం న్యూ మహబూబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ క్రీడా సంఘాలకు ఫెడరేషన్లకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాల ప్రాతిపదికన ఎస్ జి ఎఫ్ ఐ మరియు క్రీడా సంఘాల రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ మరియు జట్ల ఎంపిక జరగాలని, ప్రస్తుత 2025–26 విద్యా సంవత్సరంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ ఐ హై స్కూల్ మరియు ఇంటర్ కళాశాల ఉమ్మడి జిల్లాల సెలక్షన్స్ ప్రక్రియలో కొత్త జిల్లాల నుండి సెలక్షన్ కమిటీ లో కనీసం ఒకరికి



ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమీపాన 9 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి క్రీడా మైదానాన్ని చదువిన చేసి వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్సీఏ అన్ని జిల్లాలకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు కు మార్, సభ్యుడు రావుల నవీన్ రెడ్డి, ధర్మచరణ్ రెడ్డి, జై నీల్, హేమంత్, పోలేపాక చరణ్, మనీష్, రాజేష్, పెరు గు కుమార్, వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, ఎండి మహమూద్ పాల్గొన్నారు. ఈ ఆందోళనకు సిపిఐ ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ పక్షాన సంఘీభావం తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. మంగళవారం డబుల్ బెడ్రూంల వద్ద సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజన్న పాల్గొని మాట్లాడుతూ గోపాలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కోసం ఆరు నెలలుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ఎమ్మెల్యే, అధికారులు స్పందించకపోవడం సరికాదన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసిందన్నారు. . ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, డొనక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట సాధన కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం భక్తులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంట్లో లక్ష్మి దేవికి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో వాకిళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వెలిగించి రకరకాల రంగుల క్రాకర్లు, పటాస్‌లు కాల్చి సందడి చేశారు. వ్యాపార, వాణిజ్య సంస్థల సముదాయాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మి దేవికి పూజలు నిర్వహించారు.

# సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తులు

## మండల వ్యవసా అధికారి విజయ్ కుమార్

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి యంత్రాలు కావలసిన రైతుల దరకాస్తు చేసుకోవాలని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను వర్ధన్నపేట మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం కింద రైతులకు పలురకాల వ్యవసాయ పనిముట్లు కేటాయించబడ్డాయని తెలిపారు.మొతం 13 లక్షల 80 వేల రూపాయలు బడ్జెట్ కేటాయించి రైతులకు సబ్సిడి ద్వారాయంత్రాలు అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారితెలిపారు. క్రమంలో బాయటరీ/హ్యాండ్ స్ప్రేయ ర్లు 195 యూనిట్లు (జనరల్ 145, ఎస్సీ 31,ఎస్టీ 19),పవర్ స్ప్రేయర్లు 41 యూనిట్లు (జనరల్ 31, ఎస్సీ 6, ఎస్టీ 4), పవర్ విడర్స్ 2 యూనిట్లు ( జనరల్ 1, ఎస్సీ 1), బ్రష్ కట్టర్లు 3 యూనిట్లు (జనరల్ 2, ఎస్సీ1), పవర్ టిల్లర్లు 2 యూనిట్లు ( జనరల్ 1, ఎస్సీ 1), గడ్డి చుట్టలు కట్టే యంత్రాలు 2 యూనిట్లు (జనరల్ 1, ఎస్టీ 1), కేటాయించబడ్డాయన్నారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అధికారులు వెల్లడించినట్లు తెలిపారు. . రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆధునిక పద్దతుల ద్వారా ఉత్పత్తిని పెంచుకోవాలని వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ సూచించారు.

# బిసి సంఘం జిల్లా అధ్యక్షుడిగా గొట్టే మహేందర్

**ప్రజాపక్షం/కమలాపూర్:** హన్మకొండ జిల్లా కమలాపూర్ చెందిన గొట్టే మహేందర్ కురుమ ను బిసి యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.... గత 5 సంవత్సరాల నుండి నేను హన్మకొండ జిల్లాలో బిసి కులాల ఐక్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ, బిసి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బిసి జేఏసి వరంగల్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి అక్టోబర్ 25న జిల్లా కేంద్రంలోని పూసల భవనంలో జరిగే పత్తి రైతులు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ మూడ్ శోభన్ కోరారు. పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో రాష్ట్ర సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి రైతులను లొకేషన్ పేరుతో జియో ట్రాకింగ్ పేరుతో ఇబ్బంది పెట్టే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున పై సమస్యలపై చర్చించి పాలకుల హామీల అమలుకై భవిష్యత్ కర్తవ్యాల కోసం పత్తి రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నలుమూలల నుండి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. కావున సదస్సును విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ భూక్య చందు నాయక్, జిల్లా బాధ్యులు బీరయ్య, నాయకులు రాములు, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై నిబద్ధతను బలోపేతం చేసిన నిట్

'మానసిక ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రం' ఆవిష్కరణ

హార్ట్‌ఫుల్‌నెస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో భాగస్వామ్యం



**ప్రజాపక్షం/కాజీపేట** : జాతీయ సాంకేతిక విద్యాసంస్థ వరంగల్ (నిట్ వరంగల్) మానసిక ఆరోగ్యం, భావోద్వేగ స్థిరత్వం, సమగ్ర విద్యను ప్రోత్సహించేందుకు ఒక ముఖ్యమైన అడుగు వేసింది. "మానసిక ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రం" స్థాపన ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు ఆత్మీయమైన, మానసిక సమతుల్యతతో కూడిన వాతావరణాన్ని కల్పించడం వెల్ నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇది జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపి) 2020 ఆవిష్కరించిన సమగ్ర అభివృద్ధి దిశగా మరో ముందడుగుగా నిలవగా ఈ కేంద్రం ఫిబ్రవరి 9, 2024న హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్స్టిట్యూట్, కన్హా శాంతి వనం (హైదరాబాద్)తో ఒప్పందం (ఎఓయూ) కుదుర్చుకోవడంతో ప్రారంభమైంది. ఈ ఒప్పందంపై డాక్టర్ ఆదిత్య ఆర్య (డిజిపి రిటైర్డ్), డాక్టర్ ఆనంత మాధవ మోహన్ హార్ట్‌ఫుల్‌నెస్ తరపున సంతకం చేశారు. ధ్యానం, యోగాభ్యాసం, మానసిక ఒత్తిడి నియంత్రణ వంటి పద్ధతులను విద్యార్థులు, అధ్యాపకుల దైనందిన జీవితంలోకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు.స్థాపన తర్వాత కేంద్రం పలు ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించింది.ధ్యానం, ఒత్తిడి నివారణ శిక్షణలో భాగంగా బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ తో కలిసి సుదర్శన్ క్రియ, మైండ్‌ఫుల్‌నెస్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.అధ్యాపకుల శిక్షణ కార్యక్రమాలలో భాగంగా 150 మందికిపైగా అధ్యాపకులు పాల్గొన్న బేర్‌ఫుట్ కౌన్సెలింగ్ వర్క్‌షాపులో ఎక్స్‌ప్రెషన్స్ ఇండియా సంస్థ డైరెక్టర్ డాక్టర్ జితేంద్ర నాగపాల్, డాక్టర్ గీతా మెహ్రోత్రా పాల్గొని విద్యార్థుల భావోద్వేగ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. దీంతో నిట్ వరంగల్ తన కార్యక్రమాలను ఐఐటీ హైదరాబాద్ నిర్వహించిన ఫస్ట్ నేషనల్ వెల్‌బీయింగ్ కాన్క్లేవ్‌లో ప్రదర్శించింది. ఈ కార్యక్రమాన్ని ఉన్నత విద్యా కార్యదర్శి సంజయ్ మూర్తి, ఐఏఎస్, విద్యా మంత్రిత్వ శాఖ అధికారులు ప్రశంసించారు. విద్యార్థులు, అధ్యాపకుల కోసం వారాంతాల ధ్యానం, యోగ అభ్యాసాలు నిరంతరంగా కొనసాగుతుండగా అక్టోబర్ 10, 2025న ఈ కేంద్రానికి ప్రత్యేక హాల్‌ను నిట్ వరంగల్ 67వ స్థాపన దినోత్సవం, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మెడికోవర్ హాస్పిటల్స్, వరంగల్ నుండి డాక్టర్ ప్రియాంక "మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత" పై ప్రసంగించారు. హార్ట్‌ఫుల్‌నెస్ హైదరాబాద్ అధికారులు పాల్గొని మార్గదర్శక ధ్యానం నిర్వహించారు.

## నాయిని రాజేందర్‌రెడ్డికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌జీఓస్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్జీవో నేతలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి జిల్లాలోని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,కేంద్ర సంఘం నేత రాము నాయక్,జిల్లా నేతలు రాజేష్ ఖన్నా, సురేష్, రామాంజనేయులు, కలకోట్ల భరత్, రాజీవ్,పైడి రాజు, ప్రణయ్ ,పృథ్వి,మల్లేశం, మహబూబ్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షక భటులకు ప్రజా వందనం

**ప్రజా పక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పోలీసుల సేవలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచమంతా నిద్రలో మునిగిపోయిన వేళలో మేల్కొని సమాజ శాంతి భద్రతలకు కాపలా కాస్తున్న వారు పోలీసులు ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా శాంతి భద్రతల కోసం అప్రమత్తంగా ఉంటారు. కుటుంబంతో కలిసి పండుగలు జరుపుకునే సంతోషాన్ని త్యజించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం దేశ చరిత్రలో చిరస్మరణీయమన్నారు. ప్రతీ అడుగులో కర్తవ్య బాధ్యత, ప్రతీ క్షణంలో ప్రజా సేవే వీర జీవన విధానం, తిట్లు, ఒత్తిడులు, నిత్యం చూస్తున్న పోలీసులకు మండల నాయకులు, అధికారులు పోలీసు అమరవీరుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సన్నవడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**గత యాసంగి సీజన్‌కు సంబంధించి సన్నవడ్ల బోనస్ బాకీ పడ్డ డబ్బులను రైతుల అకౌంట్‌లో వేయాలని నాజీ తండా మాజీ సర్పంచ్ బాదావత్ బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు ఆయకట్టు రైతులకు బుధరావుపేట, మంగళవారిపేట గిరిజన రైతాంగానికి యాసంగి సన్నవడ్లకు క్వింటాల్‌కు బోనస్ రూ.500 ప్రభుత్వం ఇంత వరకు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని తొందర్లో వర్షాకాలం పంట కూడా చేతికి వస్తుందని యాసంగి పంటకే బోనస్ దిక్కులేదని వర్షాకాలం పంట ధాన్యానికి 48 గంటల్లోనే చెల్లిస్తామని ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీస్తుంది తప్పా రైతులకు రైతు బీమా, రైతు భరోసా గత రెండు సంవత్సరాల నుండి రైతులకు ఎగనామం పెట్టిందని ఎద్దేశా చేశారు. ఖానాపురం మండలం అన్ని తండాల్లో ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బంది కల్గకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే గత నెల కురిసిన అకాల వర్షాల అతివృష్టి కారణంగా చేతికొచ్చిన మొక్కజొన్న పత్తి పంటలన్ని నీట మునిగి రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, రైతులు కొనుగోలు ఇందుకు గాను పంట నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్రం నుండి ప్రత్యేక బృందం రప్పించాలని కోరారు. మండలంలో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించకపోవడం బాధాకరమని గుర్తుకు చేశారు. కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గూడూరులో అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు 42 గ్రామపంచాయతీలో దీపావళీ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలో దీపావళీ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా కొనుగోలు చేసి కాల్చిసంతెషంగా పండుగను సెలబ్రేట్ చేసుకున్నారు.అదేవిధంగా గూడూరు మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా భాణాసంచాషాపులు పెద్ద ఎత్తున పెట్టగా అమ్మకాలు జోరుగా కొనసాగాయి.ఈసందర్భంగా గూడూరు పోలీసులు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘనటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## ద్విచక్ర వాహనాల ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామం పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం ప్రకారం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల రామ్మూర్తి అతని భార్య దీపావళి పండుగ కిరాణా సామాను తీసుకొని ఇంటికి వస్తుండగా గ్రామంలోకి పోయే సీసీ రోడ్డు వద్ద టర్నింగ్ చేస్తున్న క్రమంలో వెనకాలే వస్తున్న భూపాలపల్లికి చెందిన వ్యక్తి బుల్లెట్ బండి పై వచ్చి ఢీకొట్టగా ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న గణపురం ఎస్సై తన వాహనంలో ఒకరిని అంబులెన్స్ లో మరో ఇద్దరిని భూపాలపల్లి జనరల్ ఆసుపత్రికి తరలించారు

## కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి

క్యాట్ కో వినియోగదారుల సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ సింగ్



**ప్రజాపక్షం / నర్సంపేట :** కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని అది ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని క్యాట్ కో వినియోగదారుల సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ సింగ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో అటామనస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర , ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ మల్లం నవీన్ కుమార్ అధ్యక్షతన అవగాహన మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మన యొక్క ఆహారపు అలవాట్లే మన యొక్క జీవనశైలిని మన ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని అది ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలని మెరుగైన ఆహారం మెరుగైన భవిష్యత్తు కోసం చేయి చేయి కలుపుదాం అనే నినాదాన్ని చాటారు. హనుమకొండ జిల్లా వినియోగదారుల విజిలన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాసు మాట్లాడుతూ మనం తినే ఆహారంలో రసాయనాల వాడకం రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉత్పత్తిని అందించే ఉద్దేశంతో, అధిక లాభాల ఆశతో కల్తీ ఆహారాన్ని ప్రజలపై రుద్దుతున్నారని, విద్యార్థులు అవగాహన కలిగి ప్రజలను అవగాహన కల్పించాలని అందుకే తమ సంస్థ విద్యార్థులను సోల్జర్ గా ఎన్నుకుందని ప్రజలను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించి రసాయన వాడకాలం తగ్గించి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి విద్యార్థులతో పేర్కొన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్రం అధిపతి డాక్టర్ కందాల సత్యనారాయణ, వరంగల్ జిల్లా వినియోగ దారుల సంఘాల అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, ఏనేగు సుదర్శన్ రెడ్డి, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ సంస్థ బోయిని వెంకటస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ జయంతి వేడుక



**ప్రజాపక్షం / నర్సంపేట :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంజయంతి వేడుక నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారత యువతకు ప్రేరణనిచ్చిన శాస్త్రవేత్త , ప్రజాదరణ పొందిన రాష్ట్రపతి అని అన్నారు. పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ దాకా ఎదిగిన కలాం జీవిత చరిత్ర, ఆయన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిబద్ధత ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని కాసుల రవికుమార్ అన్నారు. విద్యార్థులు ఆయన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ గ్రంథాలయం ప్రధాన నిర్వాహకురాలు శోభారాణి , విద్యార్థులను పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ప్రజా పక్షం/రాయపర్తి:** మండల కేంద్రంతోపాటు మండలంలోని మైలారం, పెరికేడ్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వర్షకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం డీపీఎం అనిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఏపీఎం రాజు, ఏపీఎం రవీందర్, సీసీ స్వామి, సమ్మయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామంలో బీఆర్ఎస నాయకుడు నాగపురి హైమ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అలాగే కాట్రపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు కుక్కెడుపు జయశ్రీ భర్త ప్రభాకర్ అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బాధిత కుటుంబాలను మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, బోనగిరి ఎల్లయ్య, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, కొమ్ము రాజు, పెండ్లి నరేశ్, శాస్రబోయిన యాకయ్య, పుల్ల శ్రీను, అడ్లూరి శ్రీనివాస్, అన్వర్, యాకయ్య, రాజేందర్, సోమయ్య, రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** నరకాసురుని సత్యభామ వధించిన రోజును దీపావళిగా జరుపుకోవడం ప్రజల ఆనవాయితీగా వస్తుంది అందుకనే నరక చతుర్థి రోజున దీపావళి పండుగ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా సోమ మంగళవారాలు అత్యంత వైభవంగా పండుగను జరుపుకున్నారు. విజయ సంకేతమే లక్ష్మీ వ్రతం కావున బాణ సంచాలు పేల్చి సంబరపడ్డారు. అమావాస్య అంటే కటిక చీకటి గనుక ఈ చీకటి పోవాలంటే దీపాలు వెలిగించాలి కాబట్టి ఇళ్ల ముందర దేదీప్యమానంగా వరుస దీపాలను వెలిగించి టపాసులు పేర్చి కేరింతలు కొట్టారు. వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవు దినములు కావడంతో పల్లెల్లో సందడిగా మారింది పండుగ రెండు రోజులు పాలంపేటలోని సుప్రసిద్ధ రామప్ప దేవాలయానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.

# అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పోలీసుల త్యాగాలు వెలకట్ట లేనివని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పోలీసు అమరరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు శ్రద్ధంజలి ఘటించారు. వారి ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. పోలీసులు స్మృతి గౌరవ పరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ పోలీసలు విపత్కర క్లిష్ట పరిస్థితుల్లో వారి ఆనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగించేందుకు శాంతిభద్రతలు చాల ముఖ్యమన్నారు. సమాజంలో పోలీసుల పాత్ర చాల ముఖ్యమన్నారు. ప్రజల ధన,మాన,రక్షణ గురించి నిరంతరం కృషిచేస్తున్న పోలీసులు ప్రతి ఒక్కరిని గుర్తించుకోవాలన్నారు. భారతదేశ రక్షణ. ప్రజాస్వామ్య విలువలు కాపాడటంలో ఎనలేని కృషిచేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. పోలీ




సులు విధి నిర్వహణలో కార్యసాదనలో వెనుకడుగు వేయకుండ రెట్టించిన ఉత్సాహంతో ఆ సాంఘీక శక్తులతో పోరాడి విజయాన్ని పొందాలని ఆశించారు.

### అమరపోలీసుకుటుంబాలను ఓదార్చిన సిపి

పోలీసు కమిషనర్ విజయ్‌కుమార్ అమరపోలీసు కుటుంబాలను కలుసుకొని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఏవైన సమస్యలుంటే తనదృష్టికి తీసుకరావాలని సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమానికి విచ్చే



సిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు, అధికారులకు, రిటైర్డు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈసంవత్సరం 2025లో విధి నిర్వహణలో మృతిచెందిన అమరులైనల 191 అధికారులు,సిబ్బందికి పేర్లను అడిషనల్ డిసిపి కుషాల్కర్ చదివి వినిపించగా.జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో ఏసిపిలు నర్సింహులు, రవీందర్‌రెడ్డి, సుమన్‌కుమార్, కిరణ్, శ్రీధర్‌గౌడ్. సిఐలు వాసుదేవరావు, ఉపేందర్. ప్రవీణ్‌కుమార్. లతీఫ్, ఉపేందర్ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన దీపావళి సంబరాలు



**ప్రజాపక్షం/చిట్యాల:** చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా దీపావళి పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, దీపావళి అంటేనే దీపాల కాంతుల శోభ అంటూ గత ఎన్నో సంవత్సరాల నుండి వచ్చే ఆనవైతది అని అంటారు. చిట్యాల మండలంలోని పల్లెల్లో నీ ప్రజలు దీపావళి పండుగను భక్తిశ్రద్ధలతో నిష్ట నియమాలతో గౌరీ దేవి నో ము వ్రతాలను చేసి కొలిశారు. దీపాన్ని లక్ష్మీ స్వరూపంగా భావించి పూజించే హిందూ సంప్రదాయం లక్ష్మి అనే నామానికి కాంతి, శోభ, కళా, ఐశ్వర్యం అనే అర్థాలు ఉంటాయని భక్తి శక్తి మోక్ష స్వరూపమైన లక్ష్మీదేవిని ఆరాధించి దీపావళి పండుగను పల్లెల్లో టపాస్సుల మోతలతో దీపాల కాంతులతో ఘనంగా దీపావళి పండుగను జరుపుకున్నారు. ఆకాశానికి రంగుల సింగిడి పరిచిన సందంగా టపాసుల మోతలతో వెలిగిపోయిన పల్లెల మనుసులు.

## కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైన కోట గుళ్ళు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కార్తీక మాస ఉత్సవాలకు ముస్తాబైంది. నేడు బుధవారం నుండి , నవంబర్ 20వ తేదీ వరకు ఆలయంలో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. కార్తీకమాసం నెలరోజులపాటు సాయంత్రం కార్తీక పురాణం హనుమాన్ చాలీసా పఠనం జరుగుతుంది. ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలతో 21 వేల దీపాలను ఏర్పాటు చేయనున్నారు. దీపోత్సవానికి నూనెను అందజేసే భక్తులు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సెల్ నెంబర్ 91005 12458 ను సంప్రదించాలని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది. నెల రోజులపాటు జరిగే పూజా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపేశ్వర స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు కోరారు.

# పట్టణ అభివృద్ధికి రూ.50 కోట్ల ప్రత్యేక నిధులు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మునిసిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ.50 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గౌర వ గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లిని ఒక ఆధునిక మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఈ నిధులతో రోడ్లు, కాలువలు, తాగునీటి సౌకర్యాలు, పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల వృద్ధికి, జయశంకర్ జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, హనుమాన్ జంక్షన్ వెడల్పు,పలు అభివృద్ధి పనులు అమృత్సర్ స్కీం కింద 23 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవనానికి ఐదు కోట్ల రూపాయలు, గిరిజన భవనానికి కోటి రూపాయలు వెచ్చించామని తెలిపారు.ఈ నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పి.సి.సి సభ్యులు చల్లూరి మధు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, ఆర్టిఏ నెంబర్ సుంకరి రామచంద్రయ్య, జిల్లా నాయకులు అప్పం కిషన్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ముంజల రవీందర్, దాట్ల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యా పిలుపు

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూ పకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లబిస్తోంది. ఇప్పటి వరకు ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజలు నుండి తగు సలహాలు సూచనలు చేట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్2047 సిటిజన్ సర్వేను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నందున www telangana. gov in \telanganansing అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతి ఒక్కరు అమూల్యమైన సలహాలు సూచనలు అందించాల్సిదింగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.





**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజి ంగ్ 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పం దన లభిస్తోందని తెలిపారు.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజి ంగ్ 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 తో ముగు స్తు ందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www. telangana. gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు గుంతలను పూడ్చిన స్వయంసేవక్ సంఘ సభ్యులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జగదేవ్‌పూర్‌లోని ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగదేవ్‌పూర్ శాఖ ఆధ్వర్యంలో పూడ్చారు. గత కొంది కాలం నుండి జగదేవ్‌పూర్ గొల్లపల్లి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతతో పలు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఈ సమస్యపై గ్రామస్థులు ఆర్అండ్ బి అధికారులకు, స్థానిక పంచాయతీ ఇఓ దృష్టికి తీసుకుపోయిన సమస్య పరిష్కారం కాలేదు. దింతో స్థానిక స్వయంసేవక్ సంఘ్ సభ్యులు మంగళవారం స్వచ్ఛందంగా గుంతను పూడ్చి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చొరవ చూపడంతో మండల ప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ఎస్ జిల్లా సేవా ప్రముఖ్ ఏగొండ, ఖండ కార్యవాహ కరుణాకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## దీపావళి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్,మాజీ మంత్రి హరీష్‌రావు



**పజాఫక్షం/ సంగారెడ్డి :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చార్మినార్ బాగ్యలక్ష్మి అమ్మవారిని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తో కలసి అమ్మవారిని దర్శించుకొని సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు చింతాప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్తప్రభాకర్ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,జడ్పీచైర్మేన్, జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## బిసి ఎస్‌టి ఎస్‌సి జెఎసి కోఆర్డినేటర్ పర్లపల్లి కుమార్

**ప్రజాపక్షం/చిట్యాల:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను తక్షణమే 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని బీసీ, ఎస్సీ, ఎస్టీజేఏసీ కోఆర్డినేటర్ పర్లపల్లి కుమార్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ 42 రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేర బి సి ఎస్ సి ఎస్టి కోఆర్డినేటర్ పర్లపల్లి కుమార్ చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం కమిటీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 24 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీలకు 42 రిజర్వేషన్ ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని మహా ధర్నా చేయడం జరుగుతుందన్నారు. మహాధర్న కార్యక్రమానికి చిట్యాల మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు సంబంధించిన బడ్జెట్ను తక్షణమే విడుదల చేయాలని, సబ్ ప్లాన్ అమలు చేసి రెండు లక్షల ఉద్యోగాల భర్తని వెంటనే ప్రారంభించి, ప్రవేశ పరీక్షలకు సంబంధించి జీవో 29 రద్దు చేసి పాత జీవో 55ను పునరుద్ధరించాలని, బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలె రక్షణ చట్టాలు కల్పించాలని కోరుతూ జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు 56 రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కో కో ఆర్డినేటర్ లు పుల్ల అశోక్, మట్టేవాడ కుమార్ పాల్గొన్నారు.

